




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL/2012/44706

శనివారం 5 సెప్టెంబర్ 2026 | Akshara Rekha Telugu Daily | వెల : 3/- | సంపుటి : 15 | సంచిక :110 | పేజీలు : 8




### జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం

## విజయవంతం

- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్
- ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్
- ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం

## మంత్రుల్లో


# కొత్త టెన్షన్!

- మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ
- మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం
- జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా?
- కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది.
- కొందరు మంత్రుల శాఖలు మార్చే అవకాశం ఉందన్న ప్రచారం జోరందుకుంది.



హైదరాబాద్

తెలంగాణ మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం. దీంతో జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా? అనే ఉత్కంఠ మొదలైంది. ఏ క్షణం ఏం జరుగుతుందోననే టెన్షన్‌లో ఇటు మంత్రులు.. అటు ఆశావహులు కనిపిస్తున్నారు. కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ ఎపిసోడ్‌పై మూడ్ ఆఫ్ ఎమ్మెల్యేల నివేదికకు సీఎం రేవంత్ - మిగతా3లో



### ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- 9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ

## నిర్మాణాల నాణ్యతలో

# రాజీపడొద్దు

- కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- మద్దూరులో, హకీంపేట, దౌల్తాబాద్‌లలో అభివృద్ధి పనుల పరిశీలన
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని సూచించిన సీఎం



హైదరాబాద్

కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళ్తున్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతో పాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం - మిగతా3లో



### జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

- సుప్రీంకోర్టు జడ్జి
- జంతర్ మంతర్ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జి భుయాన్ స్పందన
- పోలీసుల చర్యలు దిగ్భ్రాంతి కలిగించాయని వ్యాఖ్య
- 'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం

### ఒవైసీ సోదరులు దేశ భక్తులు

## ఎలా అవుతారు..?



- భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు
- 'వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి
- అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు?
- అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది.

హైదరాబాద్

ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారని సీఎం రేవంత్ రెడ్డిని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రశ్నించారు. భాజపా జాతీయ కోఆర్డినేటర్‌గా నియమితులైన విష్ణువర్ధన్ రెడ్డి ఆత్మీయ సత్కార సభకు రామ చందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి. అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు? అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది. - మిగతా3లో

- జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు, పొదుపుగా వాడుకోండి
- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నియంత్రించాలన్న కేఆర్ఎంబీ
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలన్న కేఆర్ఎం

### విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని

## విడుదల చేయొద్దు




### నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



- మృతదేహాల గుర్తింపునకు డీఎన్ఏ పరీక్షల సాయం
- నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం భారత్ కీలక నిర్ణయం
- బాధితుల సమీప బంధువులకు ఉచితంగా డీఎన్ఏ ప్రొఫైలింగ్
- కేంద్ర, రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు అందుబాటులోకి
- గుర్తుతెలియని మృతదేహాలతో డీఎన్ఏ సరిపోల్చే అవకాశం

# ఉన్నత లక్ష్యాలతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ఏటూరు నాగారం సెప్టెంబర్ 03 అక్షర రేఖ న్యూస్** విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, తమ భవిష్యత్తుపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాలను ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి, అల్పాహారానికి ముందు నిర్వహించిన ప్రార్థనలో పాల్గొని, వారితో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, వసతిగృహ జీవితం విద్యార్థుల్లో ఐక్యత, పరస్పర సహకారం, కలిసిమెలిసి ఉండే తత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. భయం, బిడియాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు దోహదపడుతుందన్నారు. తోటి విద్యార్థినులు అనారోగ్యానికి గురైనా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా పరస్పరం ధైర్యం చెప్పుకుంటూ అండగా నిలవాలని సూచించారు. మారుమూల అటవీ గ్రామాలు, గూడాలు, తండాల నుంచి వచ్చిన విద్యార్థినులు తాము నేర్చుకున్న విజ్ఞానాన్ని కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు తెలియజేయాలన్నారు. సెలవుల్లో గ్రామాలకు వెళ్లినప్పుడు పాఠ్యాంశాల్లో నేర్చుకున్న విషయాలను స్థానిక పరిస్థితులతో అన్వయించుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యాధుల నివారణపై అవగాహన కల్పిస్తూ మూఢనమ్మకాలను తొలగించేందుకు కృషి చేయాలన్నారు. తమ చదువు గ్రామానికి ఉపయోగపడేలా విద్యార్థినులు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. చరవాణిని చదువుకు ఉపయోగపడే విషయాలను తెలుసుకోవడానికి, సాధారణ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వినియోగించుకోవాలన్నారు. పుస్తకాన్ని మంచి మిత్రునిగా భావించి, ఎక్కడికి వెళ్లినా వెంట ఉంచుకోవాలని, ప్రయాణంలోనూ తీరిక సమయాల్లోనూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలనే ఆశతో వసతిగృహాల్లో చేర్పిస్తున్నారని, వారి ఆకాంక్షలను నెరవేర్చేలా చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలన్నారు. తాను కూడా నాలుగో తరగతి నుంచి ములుగులోని బాలికల వసతిగృహంలోనే చదువుకున్నానని గుర్తుచేశారు. విద్యార్థి దశలో ఎదురయ్యే ఆకర్షణలకు లోనుకాకుండా లక్ష్య సాధనకు కృషి చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలని సూచించారు. వసతిగృహంలో ఎవరికైనా జ్వరం లేదా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ప్రిన్సిపాల్, వార్డెన్ దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులకు సూచించారు. అనారోగ్యానికి గురైన విద్యార్థినులను నేరుగా ఇళ్లకు పంపించకుండా, తల్లిదండ్రులకు సమాచారం అందించి, వారి సమన్వయంతో ఆసుపత్రిలో



అవసరమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులకు వైద్య సేవలు ఎక్కడ పొందాలో మార్గనిర్దేశం చేయాలని, విద్యార్థినులు పూర్తిగా కోలుకునే వరకు వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అనంతరం హెచ్‌ఎంటిసి స్థలంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించనున్న ఐటిడిఏ భవనానికి కేటాయించిన స్థలాన్ని మంత్రి అనసూయ సీతక్క, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, గిరిజన సంక్షేమ శాఖ డిడి జనార్ధన్, కళాశాల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించాలి

**విద్యార్థుల సమస్యలు పట్టించుకోని మంత్రి సీతక్క**

**మధ్యాహ్న భోజనం అమలు చేయకపోతే సీతక్క క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తాం**

**డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

**డిఐఈఓ,కు వినతి పత్రం అందజేయడం జరిగింది**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 అక్షర రేఖ న్యూస్** డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ మరియు వృత్తివిద్య కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరుతూ జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ శాఖ అధికారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ డిఎస్ఏ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ 2019లో కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ అది అమలుకు నోచుకోలేదు తర్వాత 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు కానీ పైలెట్ ప్రాజెక్టు పేరుతో కాలయాపన చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో ఉన్నటువంటి జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారు ఈ క్రమంలో ములుగు జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే ఇంటర్మీడియట్ విద్యార్థులకు తీవ్రంగా అన్యాయం జరిగిందని అన్నారు కనీసం ములుగు జిల్లాలో ఒక్క ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మధ్యాహ్న భోజనం అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు డిఎస్ఏ జిల్లా కన్వీనర్ జక్కుల శరత్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తారు కనుక వారు మధ్యాహ్న భోజనం చేయడం అనేది చాలా ఇబ్బందిగా మారిందని ప్రభుత్వ హాస్టల్లో ఉండే విద్యార్థులు వారికి హాస్టల్ దూరం ఉండడం వల్ల మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో వారు దాదాపు మూడు కిలోమీటర్ల పైన నడుచుకుంటూ వెళ్లి భోజనం చేసి తిరిగి రావడం అనేది పెను సవాలుగా మారిందని దీనివల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శరత్ అన్నారు జిల్లా కేంద్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని లేనియెడల మంత్రి సీతక్క క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు కమల్ నాథ్,సంపత్,వరుణ్,చరణ్, మహేశ్,భాను,వంశీ,సురేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ చైతన్య హైస్కూల్‌లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



**జగిత్యాల, సెప్టెంబర్ 3, అక్షర రేఖ న్యూస్ మానేరు సురేష్** జగిత్యాల పట్టణంలోని కృష్ణనగర్‌లో గల శ్రీ చైతన్య హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకృష్ణుడి విశిష్టత, ధర్మ మార్గం, ఆయన బోధనలను చిన్నారులకు తెలియజేయడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. వేడుకల్లో భాగంగా నర్సరీ నుంచి ప్రాథమిక తరగతుల వరకు విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్లోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టడంతో వేడుకల్లో సందడి నెలకొంది. అలాగే విద్యార్థులు శ్రీకృష్ణుని లీలలపై నృత్యాలు, భజనలు, భగవద్గీత శ్లోకాల పఠనం నిర్వహించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి ఉపదేశాలైన క్రమశిక్షణ, సత్యం, కరుణ వంటి విలువలను విద్యార్థులు తమ జీవితంలో అలవరచుకోవాలని సూచించారు. భగవద్గీతలోని సందేశాలను ఆచరణలో పెట్టడం ద్వారా మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి, అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

## మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**అటవీ ఉత్పత్తులతో స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెంపొందించాలి**

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా,**

**మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ఏటూర్ నాగారం సెప్టెంబర్ 03 అక్షర రేఖ న్యూస్** మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని, స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తులను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ట్రెజరీ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన దుస్తుల తయారీ, జూట్ బ్యాగుల తయారీ యూనిట్లను ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మహిళలు సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకుల అనుసంధానంతో వడ్డీ లేని రుణాలు అందిస్తూ స్వయం ఉపాధికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. మహిళలు కుట్టు నైపుణ్యాలను నేర్చుకొని సొంతంగా యూనిట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆదాయం పొందడంతోపాటు మరికొందరికి ఉపాధి కల్పించవచ్చని పేర్కొన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు రూ.10 లక్షలతో ఆధునిక యంత్రాలను సమకూర్చినట్లు తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన, ఆదివాసీ మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాల ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అవసరాలకు ఉపయోగపడే వస్తువులను తయారు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. ములుగు నియోజకవర్గంలో ప్రైవేటు సంస్థల సహకారంతో సుమారు 2,000 మందికి శిక్షణ అందించినట్లు మంత్రి తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు మహిళా సంఘాలు, గ్రామీణాభివృద్ధి శాఖ, ఐటీడీఏ ద్వారా కుట్టు యంత్రాలు అందించే అంశంపై కృషి చేస్తున్నామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా నియోజకవర్గానికి 1,000 కుట్టు యంత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. కుట్టు శిక్షణ పూర్తిచేసిన వారి జాబితాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గిరిజన మహిళలకు ఐటీడీఏ ద్వారా ఉచితంగా కుట్టు యంత్రాలు అందించేందుకు ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత మహిళలు తమ ఇళ్ల వద్దనే కుట్టు యంత్రాలను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. పాఠశాలలు, వసతిగృహాల విద్యార్థులతోపాటు అంగన్‌వాడీ పిల్లల ఏకరూప దుస్తుల కుట్టు పనులను మహిళలకు అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందిస్తామన్నారు. ఏకరూప దుస్తుల కుట్టు చార్జీలను పెంచాలన్న అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఇటువంటి శిక్షణ, తయారీ కేంద్రాలను మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ ప్రాంతాల్లో లభించే ఇప్పపువ్వు, తేనె, విస్తరాకుల తయారీకి ఉపయోగపడే ఆకులతో ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పపువ్వుతో లడ్డూల తయారీ వంటి కార్యక్రమాలు మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. గోనెపల్లిలో తేనె ఉత్పత్తికి సంబంధించిన శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానిక వనరులతో సొంత గ్రామాల్లోనే వ్యాపారాలు నిర్వహించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో భోజనాలకు విస్తరాకులను వినియోగించాలని మంత్రి సూచించారు. మేడారం జాతర సందర్భంగా మంత్రులు, సిబ్బంది, పోలీసులతోపాటు వేలాది మందికి భోజనాలు అందించేందుకు కామారం నుంచి సేకరించిన ఆకులను ఉపయోగించినట్లు గుర్తుచేశారు. ఆకులు లభించే చెట్లను, తేనె ఉత్పత్తికి దోహదపడే అటవీ వనరులను సంరక్షించుకోవాలని సూచించారు. జిల్లాలో ఏయే ప్రాంతాల్లో ఎటువంటి అటవీ ఉత్పత్తులు లభిస్తున్నాయి, వాటితో ఎలాంటి వస్తువులు తయారు చేయవచ్చనే అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఇద్దరు లేదా ముగ్గురు యువతకు అధ్యయన బాధ్యతలు అప్పగించి, స్థానిక వనరుల ఆధారంగా ఉపాధి అవకాశాలను గుర్తించాలని సూచించారు. మహిళలకు నైపుణ్య శిక్షణ అందిస్తున్న నిర్వాహకులను మంత్రి అభినందించారు. అనంతరం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి అనసూయ సీతక్క పదిమంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను, ఏటూరు నాగారం మండల పరిధిలోని 1,219 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఐటీడీఏ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో తొలిసారిగా ఎంపిక చేసిన 11 ఉత్తమ పాఠశాలలకు సంబంధించిన అవార్డులను ఆయా ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఇన్‌చార్జి ఏపీఓ ప్రతాప్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ జనార్ధన్, ఆత్మ కమిటీ చైర్పర్సన్ రఘు , డివిజన్ చైర్పర్సన్ రవీందర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారూ

## 1000 రోజుల ప్రజా పాలన సంక్షేమశీ అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం

**మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి**

**విద్యార్థులకు ల్యాప్ టాప్ లు పంపిణీ. మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 3 అక్షర రేఖ న్యూస్** మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ--శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో 1000 రోజుల ప్రజా పాలన సందర్భంగా నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఐటీడీఏ ఏటూరునాగారం నుంచి రామాలయం వరకు ప్రజా పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ ఎల్ ఎన్.గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి రంగంలో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో లభించే అటవీ ఉత్పత్తులను విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారు చేసి స్థానికంగానే ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. విద్యార్థులకు అవసరమైన సాంకేతిక సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందులో భాగంగా విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి సీతక్క గిరిజన హాస్టల్, కళాశాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యా బోధన, భోజన సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. 1000 రోజుల ప్రజా పాలనలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు మంత్రి సీతక్క సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవులపల్లి విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడకుల అశోక్.ఇరుసవడ్ల వెంకన్న. గుడ్ల దేవేందర్. చిటమట రఘు. వావిలాల చిన్న ఎల్లయ్య. దొంగిరి పోచయ్య. దొంగిరి మధు బాబు. సరికొపూల శ్రీనివాస్. కొప్పుల శ్రీనివాస్. సర్వ అక్షిత్.పొలబోయిన గోపాల్.కవిరీ అర్జున్.పడిదల హనుమంత్. గంపల శివకుమార్. చెల్ల వినయ్. రాంబాబు.ముతేష్.కర్ల అరుణ. రాధిక. మంజుల. ఉదయ్. తదితరులు పాల్గొన్నారు

## మీసేవ ఆధార్ సెంటర్ల వరుస తనిఖీలు

**అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవు**

**ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**

**రేట్ చార్ట్ ప్రకారమే రుసుము తీసుకోవాలి, దరఖాస్తు దారుణతో దురుసుగా ప్రవర్తించకూడదు**

**జిపిఓ మరియు ఆర్ ఐ లకు ప్రత్యేక మీసేవ మొబైల్ యాప్**

**దరఖాస్తుదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 అక్షర రేఖ న్యూస్** ములుగు జిల్లాలోని గోవిందరావుపేట . వెంకటాపూర్ మండలంలోని ఆధార్ . మీసేవ సెంటర్లను ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ లతో కలిసి తనిఖీ చేశారు. ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలంలోని పస్రా , గోవిందరావుపేట, చల్వాయి వెంకటాపూర్ మండలంలోని పాలంపేట, కేశవాపూర్, నర్సాపూర్ ఽ వెంకటాపూర్ గ్రామాలలోని మీసేవ మరియు ఆధార్ సెంటర్లలో తనిఖీలు చేసి.. దరఖాస్తు దారుల నుండి అధిక రుసుము వసూలు చేయద్దు అని ఆధార్ నిర్వాహకులను మరియు మీసేవ నిర్వాహకులను తీవ్రంగా హెచ్చరించారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ఈ ఎస్ డి.గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. మీసేవ ఆధార్ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, (సదరం), బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మీసేవ ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ 03** గురువారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 26 వ వార్డు పెద్దతండా కి చెందిన మూడ్ రవి సుశీల దంపతుల కుమారుడు అశోక్ వివాహం లోకేశ్వరి తో జరగగా వెళ్లి నూతన వధూవరులను నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో కలిసుండాలని మనసారా దీవించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు అక్కినేపల్లి దేవయ్యా చారీ పాల్గొన్నారు.

# రైతు లేనిదే రాజ్యం లేదు

రైతు సంక్షేమమే బి.ఆర్.ఎస్ పార్టీ ధ్యేయం
రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీ సవితి తల్లి ప్రేమ చూపుతుంది
రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పతనం కాయం
బి ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా
అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు
ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 అక్షర రేఖ న్యూస్** రైతు లేనిదే రాజ్యం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతోందని బి.ఆర్.ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు, ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి నిర్వహించిన నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు, నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీ పాల్గొన్నారు. గోవిందరావుపేటలోని తహసిల్దార్ కార్యాలయం నుంచి ఎద్దుల బండ్ల తో మొదలైన ర్యాలీ గోవిందరావుపేట శివారులోని ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో లక్ష్మీ నరసింహారావు, నాగజ్యోతి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ రైతుల సంక్షేమ ధ్యేయంగా రెండు గోపాలుగా పాలన అందించిందని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖాయమని అన్నారు. ముఖ్యంగా ములుగు నియోజకవర్గంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం, స్థానిక మంత్రి తక్షణమే స్పందించాలని డిమాండ్ వారు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలకు పరిష్కారం చూపకుండా సభలు, సమావేశాలు, ఉపన్యాసాల పేరుతో కాలయాపన చేస్తూ, ప్రతి సమస్యకూ గత ప్రభుత్వాన్ని నిందించడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని వారు ఆరోపించారు. లక్నవరం సమస్యపై హామీ ఏమైంది? ములుగు ప్రాంత రైతాంగానికి లక్నవరం జలాశయం అత్యంత కీలకమైన సాగునీటి వనరని,దాని కింద ఉన్న పంట పొలాలకు అవసరమైన సమయంలో నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో లక్నవరం సమస్యను పదే పదే ప్రస్తావించిన మంత్రి సీతక్క నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత దాని పరిష్కారానికై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ తల్లుల సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్నవరం నీటిని జంపన్నవాగుతో అనుసంధానం చేసేందుకు రూ.36 కోట్లతో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని, ఆ హామీ అమలుపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం రైతాంగాన్ని నిరాశకు గురిచేస్తోందని అన్నారు.రైతుకు ప్రాజెక్టుల పేర్లు, హామీలు కాకుండా పంట కాలంలో పొలానికి చేరే నీరే ముఖ్యమని,అందువల్ల లక్నవరం సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే కార్యాచరణను ప్రభుత్వం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. పంట నష్టపరిహారంపై లెక్కలు చెప్పాలి 2024లో కురిసిన వడగండ్ల వానలతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం ప్రకటించారని, ములుగు ప్రాంతానికి సంబంధించి రూ.5.75



కోట్ల నిధులు విడుదలయ్యాయని వారు తెలిపారు.అయితే ఆ నిధులు రైతులకు చేరకుండా ఏక్కడికి చేరాయనే విషయాలను ప్రభుత్వం, మంత్రి సీతక్క ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రైతు పేరుతో విడుదలైన నిధుల విషయంలో పారదర్శకత ఉండాలని, అర్హులైన ప్రతి రైతుకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు భరోసా విషయంలో స్పష్టత ఎక్కడ..? ఎన్నికల సమయంలో రైతు పెట్టుబడి సాయాన్ని పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని వారు గుర్తుచేశారు. హామీకి అనుగుణంగా రైతులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందడం లేదని వారు విమర్శించారు. వ్యవసాయ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో పెట్టుబడి సాయం రైతుకు ఎంతో కీలకమని అన్నారు.విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు పెరిగిన పరిస్థితుల్లో ప్రభుత్వ సాయం ఆలస్యం కావడం చిన్న, సన్నకారు రైతులపై ఆర్థిక ఒత్తిడిని పెంచుతుందని వారు పేర్కొన్నారు.అందువల్ల రైతు భరోసా అమలుపై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించి, అర్హులైన రైతులందరికీ సమయానికి ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి గిట్టుబాటు ధర ఎక్కడ..? రైతు పంట పండించడం మాత్రమే కాకుండా దానిని సరైన ధరకు విక్రయించగలిగినప్పుడే వ్యవసాయం ఆర్థికంగా నిలదొక్కుకుంటుందని వారు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు సమయంల. గిట్టుబాటు ధర లభించకపోవడం, ప్రకటించిన బోనస్ కూడా సమయానికి అందకపోవడం రైతులకు నష్టాన్ని కలిగిస్తోందని వారు విమర్శించారు. ప్రకటనలకే పరిమితం కాకుండా బోనస్ ఎప్పుడు చెల్లిస్తారని,అర్హులైన రైతులు ఎంతమంది, ఎంత మొత్తం విడుదల చేశారనే వివరాలను సైతం ప్రభుత్వం వెల్లడించాలని కోరారు. సమ్మక్క బ్యారేజ్, దేవాదుల నీటిని వినియోగించాలి ములుగు జిల్లాలో సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గతంలో చేపట్టిన దేవాదుల, సమ్మక్క బ్యారేజ్ వంటి ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని వారు సూచించారు.సమ్మక్క బ్యారేజ్ ద్వారా నీటిని నిల్వ చేసి ములుగు జిల్లాలోని వివిధ మండలాలకు సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ, ఆ వనరులను సమర్థవంతంగా వినియోగించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. ఇక్కడ రాజకీయ విమర్శల కంటే.. ముఖ్యమైనది ప్రాజెక్టుల సామర్థ్యాన్ని ఎంతవరకు వినియోగిస్తున్నారన్నదే ముఖ్యమని అన్నారు.ఎంత ఆయకట్టుకు నీరు అందుతోంది, ఇంకా ఎంత భూమికి నీరు అందించాల్సి ఉంది, అందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి అనే వివరాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పోడు భూముల సమస్యకు పరిష్కారం కావాలి ములుగు జిల్లాలో పోడు భూముల సమస్య ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోంది. భూమిపై ఆధారపడి జీవిస్తున్న గిరిజన కుటుంబాలకు హక్కుల విషయంలో స్పష్టత కల్పించడం అత్యవసరమని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల



ప్రకారం అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పట్టాల సమస్య పరిష్కారమైతే రైతులకు భూమిపై చట్టబద్ధమైన హక్కుతో పాటు వ్యవసాయ రుణాలు, ప్రభుత్వ పథకాలు, పెట్టుబడి సాయం వంటి ప్రయోజనాలు పొందే అవకాశం మెరుగుపడుతుందని అన్నారు . ఈ అంశాన్ని రాజకీయ ప్రకటనలకు పరిమితం చేయకుండా స్పష్టమైన విధానంతో పరిష్కరించాలని వారు కోరారు. గత ప్రభుత్వాన్ని విమర్శించడం పాలనకు ప్రత్యామ్నాయం కాదు ప్రస్తుత ప్రభుత్వం ప్రతి సమస్యకు గత ప్రభుత్వాన్ని బాధ్యుడిగా చూపడం వల్ల సమస్యలు పరిష్కారం కావని వారు విమర్శించారు.గత ప్రభుత్వంలో తప్పులు జరిగి ఉంటే వాటిపై విచారణ జరిపించడం ప్రభుత్వ హక్కు. అయితే అదే సమయంలో ప్రస్తుత పాలనపై ప్రజలకు జవాబుదారీతనం గా ఉండాలని వారు అన్నారు.గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడం ఒక రాజకీయ వాదన కావచ్చని,కానీ ప్రస్తుత సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్న నేపథ్యంలో ఇప్పటికీ గత పాలననే ప్రధాన రాజకీయ అంశంగా చేసుకోవడం కంటే, తమ ప్రభుత్వం సాధించిన ఫలితాలపై ప్రజలకు లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు. ములుగు రైతాంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు పరస్పరం అనుసంధానమైనవేనని, సాగునీరు లేకపోతే పంట నష్టపోతారని అన్నారు . పంట పండినా సరైన ధర లేకపోతే ఆదాయం తగ్గుతుందని,ప్రకృతి వైపరీత్యం వస్తే పరిహారం ఆలస్యం అయితే అప్పులు పెరుగుతాయని ఆరోపించారు. భూమిపై హక్కు లేకపోతే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడం కష్టమవుతుందని అన్నారు.కాబట్టి రైతు సమస్యలను విడివిడిగా కాకుండా నీరు--పెట్టుబడి--పంట ధర--పరిహారం--భూ హక్కులు అనే సమగ్ర వ్యవసాయ విధానంలో పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలను గల్లి గల్లికి ఎండబెడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గోవింద నాయక్, మల్క రమేష్, భూక్యా జంపన్న, లకవత్ నరసింహ, సుడి శ్రీనివాస్ రెడ్డి, లకావత్ చందులాల్, తాటికొండ శ్రీనివాసచార్యులు, గజ్జి ఎలేందర్,పెన్నిటి మధుసూదన్ రెడ్డి, అక్కనపల్లి రమేష్, మెర్దుల వెంకన్న, వర్ధన్ చందర్, చర్ల పాండు, ప్రవీణ్ గౌడ్,బి శీను,శ్యామ వెంకట్ రెడ్డి,ఎడవెల్లి వెంకటరెడ్డి, నామ పూర్ణచందర్, అజ్మీర సురేష్, మాలోత్ గాంధీ,పోరిక కిరణ్, కుమార్ లావుడియా ,రామచందర్ సరూప,లకావత్ మమత, చందులాల్, సమ్మక్క, ధరావత్ రాకేష్,చిలుకూరి రాజ్ కుమార్, కత్తుల సారయ్య, నామాల మురళి, వాసం శివాజీ ,ఏకుల ధనుంజయ, సూడి సతీష్, బొజ్జ నరేందర్, సొరపాక లక్ష్మీనారాయణ, జల్లెల కొమురయ్య, చల్లూరి రామకృష్ణ, గుమ్మడి ప్రసాద్,బత్తుల రాణి, రుద్రాపు రాజశేఖర్, సమ్మయ్య, పూలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణను ప్రారంభించిన రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్-3** స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్లో మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన యువత ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో పీఎస్ఆర్ ట్రస్ట్, రైట్ చాయిస్ అకాడమీ ల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కుటుంబాల్లో కనిపించే ఆనందం, వారు చూపే కృతజ్ఞత వర్ణించలేనిదని పేర్కొన్నారు. గతంలో సెలెక్ట్ అయిన అభ్యర్థులతో కలిసి భోజనం చేసిన క్షణాలు తన జీవితంలో అత్యంత మధురమైన జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించిన తర్వాత, మీ వద్దకు సహాయం కోసం వచ్చే పేదలను, బాధితులను మనుషుల్లా గౌరవించి, ప్రేమ ఆప్యాయతలతో న్యాయం చేయాలన్నారు. కష్టపడకుండా ఏదీ రాదని, ఒకవేళ అయాచితంగా లభించినా అది శాశ్వతంగా నిలవదని మంత్రి అన్నారు. మన సొంత కష్టంతో సాధించిన విజయమే మనకు నిజమైన తృప్తిని, శాశ్వత స్థానాన్ని ఇస్తుందని తెలిపారు. అధికారాలు, పదవులు శాశ్వతం కావని, జీవితంలో పదవులు, డబ్బు ఎప్పుడూ ఒకేలా ఉండవని, జీవితం ఒడుదుడుకులతో కూడుకున్నదన్నారు. ఉచిత శిక్షణకు సుమారు 2,200 నుండి 2,300 మంది నమోదు చేసుకున్నారని, అందులో 1,500 మంది రోజూ క్రమం తప్పకుండా వచ్చే వారుంటారని, అభ్యర్థులందరికీ మంచి ఫ్యాకల్టీతో పాఠాలు, నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేస్తున్నామని మంత్రి ప్రకటించారు. రాబోయే 60 రోజుల కాలాన్ని అభ్యర్థులు క్రమశిక్షణతో ఉపయోగించుకుని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆకాంక్షిస్తూ, అందరికీ ఆల్ ది బెస్ట్" అని మంత్రి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డీసీపీ రామానుజం, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పొకబతిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## వర్షం సాక్షిగా కాంగ్రెస్ ప్రజాపాలన విజయ ర్యాలీ

ఏటూరునాగారం కేంద్రంగా మంత్రి సీతక్క, జిల్లా
అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఘన ప్రదర్శన



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 3 అక్షర రేఖ న్యూస్** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఏటూరునాగారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఒకవైపు జోరుగా వర్షం కురుస్తున్నా.. మరోవైపు కాంగ్రెస్ శ్రేణుల నినాదాలతో ఏటూరునాగారం మండల కేంద్రం మార్మోగింది. "వర్షం వచ్చినా.. ప్రజల కోసం మా అడుగు ఆగదు" అంటూ కార్యకర్తలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజాపాలన వెయ్యి రోజుల విజయాన్ని ప్రజలకు తెలియజేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. మహిళల స్వయం ఉపాధికి ప్రభుత్వం అండ మంత్రి సీతక్క ఏటూరునాగారంలో పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దుస్తుల తయారీ, జూట్ బ్యాగుల తయారీ యూనిట్లను ప్రారంభించారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళల ఉపాధి కోసం ఆధునిక యంత్రాలతో కూడిన శిక్షణ కేంద్రాలను ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు. స్థానికంగా లభించే ఇప్పపువ్వు, తేనె, విస్తరాకులు తదితర అటవీ ఉత్పత్తులను వినియోగించుకుని విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా గ్రామాల్లోనే ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచుకోవాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. 1,219 మందికి నూతన రేషన్ కార్డులు ఈ సందర్భంగా 1,219 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. మహిళలు, యువత, విద్యార్థులకు ఉపాధి, విద్యా అవకాశాలను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వర్షాన్ని లెక్కచేయని కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ సందర్భంగా ఆకాశం మబ్బులతో నిండిపోయి జోరుగా వర్షం కురిసినా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెనుకడుగు వేయలేదు. ఉరుములు, మెరుపులు, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ర్యాలీలో పాల్గొని ప్రజాపాలన వెయ్యి రోజుల విజయాన్ని చాటిచెప్పారు. మంత్రి సీతక్క నాయకత్వంలో, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో సాగిన ఈ ర్యాలీ కాంగ్రెస్ శ్రేణుల ఐక్యతకు, ప్రజాపాలనపై వారికి ఉన్న విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది. ప్రజల కోసం.. ప్రజాపాలన కోసం.. రైతులకు రైతు భరోసా, పంట రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, ఉద్యోగ నియామకాలు, మహిళా సంఘాలకు అండగా నిలిచే కార్యక్రమాలు తదితర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించారు. వాన కురిసినా.మా అడుగు ఆగదు.. మెరుపు మెరిసినా.. మా పయనం ఆగదు.. ప్రజల కోసం.. ప్రజాపాలన కోసం. కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతూనే ఉంటుంది.. అంటూ కాంగ్రెస్ శ్రేణులు నినదిస్తూ విజయ ర్యాలీని ఉత్సాహంగా కొనసాగించారూ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఓబీసీ సెల్ అబ్జర్వర్‌గా నియమితులైన పెరుమండ్ల చరణ్ గౌడ్

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన చరణ్ గౌడ్



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 3** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో గురువారం ఓబీసీ సెల్ అబ్జర్వర్‌గా నియమితులైన పెరుమండ్ల చరణ్ గౌడ్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గౌరవనీయులు శ్రీ నూతి సత్యనారాయణ గౌడ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చరణ్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌కు తన నియామకం గురించి తెలియజేస్తూ, పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఓబీసీ వర్గాల సమస్యలు, వారి సంక్షేమం, హక్కులు మరియు రాజకీయ ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశాలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఓబీసీ సెల్ కీలకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిపారు. ఓబీసీ వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ చరణ్ గౌడ్‌ను అభినందిస్తూ, పార్టీ అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. ఓబీసీ వర్గాలను కాంగ్రెస్ పార్టీతో మరింతగా అనుసంధానం చేయడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.చరణ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓబీసీ సెల్ అబ్జర్వర్‌గా బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. జిల్లాలోని ఓబీసీ వర్గాల నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీకి మరింత బలం చేకూర్చే విధంగా పనిచేస్తానని తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. చరణ్ గౌడ్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన కొత్త బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కావాలంటే దీనిని పత్రికలో ప్రచురించే విధంగా మరింత రాజకీయ పదజాలంతో, ఆకర్షణీయమైన హెడ్డింగ్, సబ్‌హెడ్డింగ్, ఫోటో క్యాప్షన్‌తో కూడా తయారు చేయగలను.

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...

రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు
గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ కూసుమంచి, సెప్టెంబర్- 3** గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలం కేశవాపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత రెండున్నర ఏళ్లలో కేశవాపురం గ్రామానికి రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇందులో రూ. 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, రూ. 3.30 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు ఎలక్ట్రికల్ లైన్లు, అంగన్‌వాడీ కేంద్రం, మంచినీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేశామన్నారు. పేద మహిళలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నామన్నారు. నిరుపేదల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. మూడో విడత, నాల్గో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత రెండున్నర ఏళ్లలో రైతు రుణమాఫీ, రైతు భరోసాతో కలిపి మొత్తం రూ. 1,76,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు ఈ కార్యక్రమంలో డిసివో గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి మండల తహశీల్దార్ సైదులు, కేశవాపురం గ్రామ సర్పంచ్ బానోతు మమత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# ములుగు అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు

1000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట -- మంత్రి సీతక్క

ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క..

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారంపై తీవ్ర ఆగ్రహం

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం.. ప్రజా సంక్షేమాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి: మంత్రి సీతక్క

ములుగు అభివృద్ధిపై తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి.. కార్యకర్తలకు మంత్రి సీతక్క పిలుపు

1000 రోజుల ప్రజా పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలకు సీతక్క సూచన

ముఖ్య కార్యకర్తల సమావేశంలో దిశానిర్దేశం చేసిన మంత్రి సీతక్క

**ఏటూర్ నాగారం సెప్టెంబర్ 03, అక్షర రేఖ న్యూస్** ములుగు అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారు 1000 రోజుల ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగింది అని మంత్రి సీతక్క అన్నారు. ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు..మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనలో పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమంతో పాటు ములుగు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత పదేళ్లలో జరగని అనేక అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతోందన్నారు. తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మరు ములుగు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు ప్రచారం, అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి సీతక్క తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, అభివృద్ధి పనులను కళ్లారా చూస్తున్న ప్రజలు తప్పుడు ప్రచారాన్ని నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.ములుగు అభివృద్ధిని అడ్డుకునేలా తప్పుడు ప్రచారం చేసే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని సీతక్క హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రతి గ్రామానికి సంక్షేమ ఫలాలు బిప్రజా ప్రభుత్వ పాలనలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఉద్యోగ అవకాశాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లి, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు.1000 రోజుల ప్రజా పాలనలో ములుగు నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు సాగుతోందని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సాధించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, జిల్లా ఆత్మ చైర్మన్ చిటమట రఘు, పంచాయతీరాజ్ డైరెక్టర్



గుమ్మడి సోమయ్య, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, ములుగు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, ఆర్ టీ ఏ నెంబర్ వసంత శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ తాజుద్దీన్, మండల అధ్యక్షుడు దేవులపల్లి విజయ్ కుమార్, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు జాడి రాంబాబు, మండల అధ్యక్షులు అందరూ మరియు మాజీ మండల అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, ములుగు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు కే రంజిత్,మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణ రెడ్డి,టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ, నాయకులు గంపల శివకుమార్. పడిదల హనుమంత్. గోపాల్. ముతేష్. రాంబాబు. మధు. పోచయ్య ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై సంబురాలు

**ఈరోజు ది 03-09-2026 న జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది**



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ సెప్టెంబర్ 3** ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ 1000 రోజుల పాలనపై బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహిస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి నాయకులు ప్రజలకు మన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలని,అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా 1000 రోజుల అద్భుతపాలనపై ప్రచారం చేయాలని తీర్మానం ప్రవేశ పెట్టగా సభ్యులు అందరూ ఏక గ్రీవంగా తీర్మానించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు మాట్లాడుతూ పది సంవత్సరాల దుర్మార్గ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రివర్గ సభ్యులు ప్రజాపాలన గావిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేశారని, ఈనాడు బీ ఆర్ ఎస్ ఎస్ నాయకులు 1000 రోజుల పాలనపై నిరసనలు వ్యక్తం చేయటం అతి పెద్ద విచిత్రంగా ఉందని, అదే విధంగా పదేళ్లు పాలన గావించి ఈనాడు ప్రతిపక్ష నేతగా మాత్రం ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలు అనుభవిస్తూ 1000 రోజుల్లో జీత భత్యాలు అక్షరాల ఒక కోటి ఇరవై నాలుగు లక్షల నలభై వేల రూపాయలు తీసుకున్న అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు మంత్రివర్గ సహచరుల ఆధ్వర్యంలో ప్రజాపాలన 1000 రోజులు పూర్తయిన సందర్భంగా శ్రేణులతో కలిసి సంబురాలు నిర్వహించనైనది. ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు , జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దెబోయిన నరసింహారావు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్,అనుబంధ సంఘ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవ కుమార్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్టాభి,తూములూరి లక్ష్మీ నరసింహారావు కిలారు అనిల్ కుమార్,పుచ్చకాయల సోమిరెడ్డి, కాపా సుధాకర్,ప్రభావతి రెడ్డి, రామ సహాయం హరిత రెడ్డి, దామా స్వరూప, మూడుముంతల గంగరాజు యాదవ్, రంగా జనార్ధన్,కిలారు వెంకట రమణ, బచ్చలకూర నాగరాజు,జెర్రిపోతుల అంజనీ కుమార్,కల్వకుంట్ల గోపాల్,బాణాల లక్ష్మణ్, ఏలూరి శ్రీనివాస్, పమ్మీ అశోక్,మస్తాన్, బెజ్జం గంగాధర్,ప్రతిభా రెడ్డి,మద్దినేని రమేష్,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ శేషగిరి తదితరణాయకులు పాల్గొన్నారు.

# తపాస్ పల్లి పంపులకు కరెంట్ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం..

కేసీఆర్ చేసిన పనులపై విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు

రైతులు, మహిళలు, నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసింది

22ఏ పేరుతో పేదల భూములను నిర్బంధిస్తున్నారు..

అక్రమ వసూళ్ల ఆరోపణలపై సమాధానం చెప్పాలి

2లక్షల ఉద్యోగాల హామీ ఎక్కడ?

నిరుద్యోగ యువతను మోసం చేశారు

పెన్షన్ పెంపు హామీ మరిచారు..

మూడు నెలలుగా పెన్షన్లు నిలిచిపోయాయి

420 హామీలు..6 గ్యారెంటీలు ఏమయ్యాయి?

రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదుపొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రాజీనామా చేయాలి

కేసీఆర్‌ను విమర్శించే ముందు

కాంగ్రెస్ తన వైఫల్యాలను చూసుకోవాలి

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు

కాంగ్రెస్‌ను వదిలేది లేదుహామీలు బాకీలుగా

మారాయి.. కాంగ్రెస్ పాలనపై ఎమ్మెల్యే పల్లా





**చేర్యాల(అక్షర రేఖ సెప్టెంబర్:03** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పేదలను మోసం చేస్తోందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు తీవ్రంగా విమర్శించారు. 420 హామీలు, 6 గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రె స్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేర్యాల డివిజన్ ఆధ్వ ర్యంలో రైతులు, మహిళల మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరానికి రూ.15వేల రైతుభరోసా ఇస్తామని, మూడు పంట లకు పెట్టుబడి సాయం అందిస్తామని, కౌలు రైతులకు కూడా రైతు భరో సా ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయలేదన్నా రు. ఐదు సార్లు ఇవ్వాల్సిన రైతుబంధును మూడు సార్లు ఎగ్గొట్టారని, ఒకసారి సగం మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. –రైతుభీమా నిలిపివేత దారుణం: కేసీఆర్ హయాంలో రైతు మరణించిన వారం, పది రోజుల్లోనే రూ.5 లక్షల రైతుభీమా అందేలా చర్యలు తీసుకున్నామని పల్లా గుర్తుచేశారు. లక్షలాది మంది రైతు కుటుంబాలకు రైతుభీమా ద్వారా అండగా నిలి చిన పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. రైతు లకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. –ధాన్యం బోనస్‌లోనూ మాట మార్చారు: వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న వడ్లకే బోనస్ ఇస్తామని ప్రభుత్వం మాట మార్చిందని పల్లా ఆరోపించారు. తొలుత 33 రకాల సన్న వడ్లు సాగు చేయాలని చెప్పి, ఇప్పుడు కేవలం ఏడు రకాల సన్న వడ్లకే బోనస్ ఇస్తామని నిబంధనలు పెట్టడం రైతులను గందరగోళానికి గురిచేయడమేనన్నారు. మొత్తం ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు షరతులు విధించడం రైతులను మోసం చేయడమేనని విమర్శించారు. –తపాస్ పల్లి నింపడానికి కూడా చేతకావడం లేదు: తపాస్ పల్లి, గండి రామారం, ధర్మసాగర్, లక్నవరం వంటి ప్రాజెక్టులు, చెరువులు గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేసినవేనని ఎమ్మెల్యే పల్లా గారు అన్నారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా లక్నవరం నుంచి రామప్ప మీదుగా ఉనికిచర్ల వరకు సుమారు 42 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణానికి రూ.1,500 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. సమ్మక్క సాగర్ వద్ద ప్రతిరోజూ లక్ష నుంచి రెండు లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నప్పటికీ ఆ నీటిని వినియోగించుకోలేని పరిస్థితి నెల కొందన్నారు. దేవాదుల ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన మోటార్లను నడి పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గోదావరిలో నీళ్లు ఉన్నాయి..నీటిని ఎత్తిపోసే మోటార్లు ఉన్నాయి.. కాల్వలు, చెరువులు, రిజర్వాయర్లు ఉన్నాయి.. కరెంట్ సదుపాయం కూడా ఉంది.. అయినా తపాస్ పల్లి నింపలేకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. తపాస్ పల్లి పంపులను గత పదేళ్లుగా నిర్వహిస్తూ చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు ప్రాంతాలకు సాగునీరు అందించామని తెలిపారు. ప్రస్తు తం నీరు అందుబాటులో ఉన్నప్పటికీ పంపులకు అవసరమైన విద్యుత్ సరఫరా చేయలేకపోతున్నారని విమర్శించారు. –ఉచిత విద్యుత్ హామీ ఎక్కడ? రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం 6.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలుమార్లు విద్యుత్ కోతలు విధిస్తు న్నారని ఎమ్మెల్యే పల్లా గారు ఆరోపించారు. కనీసం 10 గంటలపాటు కూడా నిరంతర విద్యుత్ అందడం లేదన్నారు. కరెంట్ ఇవ్వడం చేతకాక రైతుబంధు, రైతుభీమా వంటి పథకాలను నిలిపివేసి, పంటలకు బోనస్ విషయంలోనూ నిబంధనలు పెడుతున్నా రని విమర్శించారు. –రుణమాఫీపై రైతులకు మోసం: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఎమ్మెల్యే పల్లా గారు అన్నారు. రూ.50 వేల కోట్లు అవసరమని చెప్పి, ఆ తర్వా త బ్యాంకర్ల సమావేశంలో రూ.40 వేల కోట్లకు, బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లకు తగ్గించి, చివరకు రూ.18 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని ఆరో పించారు. కేసీఆర్ హయాంలో రెండు విడతల్లో రూ.29,500 కోట్ల రుణమాఫీ చేశామని, కోవిడ్, డీమోనిటైజేషన్ వంటి సవాళ్లు ఉన్నప్పటికీ రైతు బంధు, రైతుభీమా, ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా అమలు చేశామని గుర్తుచేశారు. –యూరియా కోసం రైతుల ఇబ్బందులు: గత పదేళ్లలో రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా చేశామని పల్లా తెలిపారు. ప్రస్తుతం ఆన్‌లైన్ నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, యూరియా కోసం రైతులు అవస్థలు పడాల్సిన పరిస్థితి తీసుకొచ్చారని విమర్శించారు. –మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? కళ్యాణలక్ష్మి పథకం ద్వారా పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించామని ఎమ్మెల్యే పల్లా గారు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఆ హామీని అమలు చేయకుండా మహిళలను మోసం చేసిందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని చెప్పారని, కానీ అమలు చేయలేదన్నారు. పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు, వికలాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచుతామని చెప్పి నెరవేర్చలేదని ఆరోపించారు. కళ్యాణలక్ష్మి చెల్లింపుల్లోనూ జాప్యం జరుగుతోందని, పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. –ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో కార్మికులకు నష్టం: కాలేజీకి వెళ్లే యువతులకు స్కూటర్లు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని పల్లా అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినప్పటికీ ఆటో కార్మికుల జీవనోపాధిపై ప్రభావం పడేలా ప్రభు త్వం వ్యవహరించిందని విమర్శించారు. –ఉద్యోగాల హామీతో నిరుద్యోగుల మోసం: రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే 50 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వ హిస్తామని ప్రచారం చేసి, చివరకు 10 వేలకుపైగా పోస్టులకే పరిమితం చేశారని ఎమ్మెల్యే పల్లా గారు ఆరోపించారు. ఏటా రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరు ద్యోగులను మోసం చేశారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా యువతను నిరాశకు గురి చేశారని అన్నారు. –22ఏ పేరుతో పేదల భూములకు ఇబ్బందులు: దూలమిట్ట, మద్దూరు, కొమురవెల్లి, చేర్యాల తదితర ప్రాంతాల్లో పేద లు, రైతుల భూములను 22ఏ నిబంధన కింద పెట్టి రిజిస్ట్రేషన్లు కా కుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పల్లా గారు ఆరోపించారు. 22ఏ నుంచి భూములను మినహాయించేందుకు కొందరు రాజకీయ నాయకులు, వారి కుటుంబ సభ్యులు, అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం సమ గ్ర విచారణ జరిపించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు. నిజంగా ప్రభుత్వ భూములు అయితేనే 22ఏ నిబంధనలు వర్తింప జేయాలి..పేదలు, రైతుల సొంత భూములను వెంటనే ఆ నిబంధనల నుంచి తొలగించాలని కోరారు. ప్రజల భూముల కోసం కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న పోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. –కేసీఆర్‌ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ మహిళలకు గౌరవం, రైతులకు భరోసా, వృత్తిదారులకు ఆసరా కల్పించేలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని పల్లా గారు అన్నారు. రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల వంటి కార్య క్రమాలతో రైతులకు అండగా నిలిచిన కేసీఆర్‌ను ప్రతిరోజూ విమర్శిం చడం సరికాదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అము చేయకుం డా గత ప్రభుత్వంపై నిందలు వేయడం మానుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో బాండ్ పేపర్లు, గ్యారెంటీ కార్డులతో హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. –పొంగులేటి రాజీనామా చేయాలి: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే పల్లా గారు అన్నారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్య లకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. 420 హామీలు, 6 గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలకు సమాధానం చెప్పాలని, హామీలను నెరవేర్చడంలో విఫలమైన రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగేందుకు నైతిక హక్కు లేదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి గారు స్పష్టం చేశారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు

**కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ పథకాలు**

**మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్**



**తరిగొప్పుల(అక్షర రేఖ) సెప్టెంబర్:03** జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మరియు జనగామ జిల్లా డిసిసి అధ్యక్షురాలు శ్రీమతి లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య అధ్యక్షతన తరిగొప్పుల మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను, చూసి ఓర్వలేక , బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాల కాలంలో వారు పేద ప్రజల గురించి ఏనాడు ఆలోచించని నాయకులు ఈరోజు రోడ్లపై వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని తప్పుడు ప్రచారాలను చేస్తుంటే ప్రజలు వారిని చూసి నవ్వుకుంటున్నారని ఎద్దేవ చేయడం జరిగినది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెయ్యి రోజుల్లో ప్రజలకు ఉచిత రేషన్ (సన్నబియ్యం) ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ ,సన్న వడ్లకు 500 బోనస్, 70 వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, బీసీ కులగణన ,ఎస్సీ వర్గీకరణ, ఇలాంటి మరెన్నో పథకాలు ఇంకా రెండు సంవత్సరాల కాలంలో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు వచ్చినటువంటి ప్రతి ఒక్క హామీని నెరవేర్చడం జరుగుతుందని, ప్రజలకు మంచి జరుగుతుంటే చూసి ఓర్వలేక వారికి భవిష్యత్తు ఉండదని భావించి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారి మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో ప్రజలకు ఇచ్చినటువంటి హామీల్లో ఏ ఒకటి నెరవేర్చలేదని దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్నారని ,దళితులకు మూడెకరాల భూమి, ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి, కేజీ టు పీజీ నిర్బంధ విద్య, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంకా ఎన్నో హామీలు తుంగలో తొక్కారని, అందుకే ప్రజలు మిమ్మల్ని ఫామ్హౌస్కే పరిమితం చేశారని , మీలాగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాదని ఎల్లవేళలా ప్రజల సంక్షేమం ప్రజల కోసం పాటుపడే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాన్సింగ్ తండా గ్రామ సర్పంచ్ కత్తుల కొమురయ్య, తరిగొప్పుల గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి, అబ్దుల్నాగారం గ్రామ సర్పంచ్ కావటి సుధాకర్, బొజ్జతండా సర్పంచ్ శ్రీమతి సుగుణ బీమా నాయక్, జాల్బాయ్ తండా సర్పంచ్ అలపతి నాయక్, నర్సాపూర్ గ్రామ సర్పంచ్ కొండ్ర తార కుమార్, పోతారం గ్రామ సర్పంచ్ సుంకు అంజయ్య, జనగామ జిల్లా డిసిసి కార్యదర్శి బృంగి శివకుమార్, మరియు గోరంతల వీరన్న, తరిగొప్పుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జుల అరుణ్ రెడ్డి, తరిగొప్పుల మండల బీసీ సెల్ అధ్యక్షులు మంద చంద్రయ్య, తరిగొప్పుల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇరవైలు పోసేయ్య, తరిగొప్పుల మండల మాజీ ప్రధాన కార్యదర్శి పింగిలి ఇంద్రా రెడ్డి, తరిగొప్పుల మండల అధికార ప్రతినిధి మెరుగోజు నరహరి, తరిగొప్పుల మండల ప్రధాన కార్యదర్శి మచ్చ నిత్యానందం, అక్కరాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జొన్నగొని నరసింహులు, నర్సాపూర్ గ్రామ గ్రామ శాఖ తరాల సమ్మయ్య, కొత్త తండా గ్రామ శాఖ రాజశేఖర్, వాచ్యతండ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య భాస్కర్, బత్తులపర్రె గ్రామ శాఖ అధ్యక్షులు మూడవత రాజకుమార్, బత్తుల పర్రె మాజీ సర్పంచ్ సంపత్, వాచతండా మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు భాష, నర్సాపూర్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సమ్మయ్య, నర్సాపూర్ గ్రామ శాఖ సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్జుల అంజిరెడ్డి, కొయ్యడ రాజు, బైరి నరేష్, మంచినీళ్ళ రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు సరైన డాక్యుమెంట్లు సమర్పించాలి

**ఫామ్ 6, 7, 8లను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

ం ఎలక్టోరల్ రోల్ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో సెప్టెంబర్ 5, 6, 12, 13 తేదీల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన సరైన డాక్యుమెంట్లను సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేక ప్రచార దినాల్లో సంబంధిత బూత్ లెవల్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన సమయాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండి ఓటర్లకు అవసరమైన సేవలను అందించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన పౌరులు ఫారం--6 ద్వారా కొత్తగా తమ పేరును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు జాబితాలోని ఏదైనా పేరుపై అభ్యంతరం వ్యక్తం చేయడం లేదా అనర్హులైన ఓటరు పేరును తొలగించేందుకు ఫారం--7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓటరు వివరాల్లో తప్పులను సరిచేయడం, నివాసం మారిన సందర్భంలో చిరునామా, తదితర వివరాలను మార్చడం, ఓటరు గుర్తింపు కార్డుకు సంబంధించిన అనుమతించబడిన సవరణల కోసం ఫారం--8 ను సమర్పించవచ్చని తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో మ్యాపింగ్ కాని, అనామిలిసు జాబితాలో ఏ, బి, సి కేటగిరీలో ఉన్న ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన ఏవేని ధ్రువపత్రాలను సమర్పించాన్నారు. ఏ కేటగిరీలో 01.07.1987కు ముందు జన్మించిన ఓటర్లు ఉంటారని, ఎన్నికల సంఘం నిర్దేశించిన ధృవపత్రాల్లో తమకు సంబంధించిన ఏదైనా ఒక పత్రం సమర్పించాలన్నారు. బీ కేటగిరీలో 01.07.1987 నుంచి 02.12.2004 వరకు జన్మించిన ఓటర్లు ఉంటారని, వీరు తమతోపాటు వారి తల్లిదండ్రుల్లో ఎవరిదైనా ఒక ధ్రువపత్రం అంటే మొత్తం రెండు డాక్యుమెంట్స్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. సి కేటగిరీలో 02.12.2004 తర్వాత జన్మించిన ఓటర్లు వస్తారని, వీరు తమకు సంబంధించిన ఒక పత్రం తో పాటు తల్లి, తండ్రి ఇద్దరికీ సంబంధించిన పత్రాలు కలిపి మొత్తం మూడు డాక్యుమెంట్స్ సమర్పించాలనీ పేర్కొన్నారు. సమర్పించవలసిన పత్రాల జాబితా: 1. కేంద్ర ప్రభుత్వం / రాష్ట్ర ప్రభుత్వం / ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగి లేదా పెన్షనర్‌కు జారీ చేసిన గుర్తింపు కార్డు / పెన్షన్ చెల్లింపు ఉత్తర్వు. 2. 01.07.1987కు ముందు ప్రభుత్వం / స్థానిక సంస్థలు / బ్యాంకులు / పోస్టాఫీసులు / భారతీయ జీవిత బీమా సంస్థ / ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా భారతదేశంలో జారీ చేసిన గుర్తింపు కార్డు / ధృవీకరణ పత్రం / సంబంధిత పత్రం. 3. సమర్థ అధికారిచే జారీ చేయబడిన జనన ధృవీకరణ పత్రం. 4. పాస్‌పోర్ట్. 5. గుర్తింపు పొందిన బోర్డులు / విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్ విద్యార్హత ధృవీకరణ పత్రం. 6. సంబంధిత రాష్ట్ర సమర్థ అధికారిచే జారీ చేయబడిన శాశ్వత నివాస ధృవీకరణ పత్రం. 7. అటవీ హక్కుల ధృవీకరణ పత్రం. 8. సమర్థ అధికార యంత్రాంగం ద్వారా జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రాలు. 9. జాతీయ పౌర పట్టిక ఎక్కడైతే అందుబాటులో ఉందో అక్కడ. 10. రాష్ట్ర / స్థానిక అధికారులచే తయారు చేయబడిన కుటుంబ రిజిస్టర్. 11. ప్రభుత్వం జారీ చేసిన భూమి / ఇంటి కేటాయింపు ధృవీకరణ పత్రం. ఈ విధంగా మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న ఓటర్లు సమర్పించిన పత్రాలను పరిశీలించి, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం తదుపరి ప్రక్రియ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటర్లు సమర్పించే ప్రతి దరఖాస్తుకు సరైన రసీదు ఇవ్వాలని, స్వీకరించిన దరఖాస్తులు, పత్రాలను నిర్ణీత పోర్టల్/అప్లికేషన్‌లో వెంటనే నమోదు చేసి సంబంధిత ఏఈఆర్‌ఓకు తదుపరి పరిశీలన, పరిష్కారం కోసం పంపించాలని సూచించారు. ప్రత్యేక ప్రచార దినాలపై గ్రామాలు, వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి, అర్హులైన ప్రతి పౌరుడు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత ఏఈఆర్‌ఓలు తమ పరిధిలోని ప్రతి బీఎల్‌ఓలు,



సూపర్‌వైజర్‌లకు సూచనలు తెలియజేయడంతో పాటు, ప్రత్యేక ప్రచార దినాల్లో పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రత్యేక ప్రచార దినం ముగిసిన వెంటనే ఫారం--6, ఫారం--7, ఫారం--8 ద్వారా స్వీకరించిన దరఖాస్తుల సంఖ్య, ఎస్ఐఆర్‌కు సంబంధించి సేకరించిన పత్రాల వివరాలు, బీఎల్‌ఓల హాజరు, దరఖాస్తుల నమోదు, తదితర అంశాలతో కూడిన రోజువారీ సమగ్ర నివేదికను సమర్పించాలని ఏఈఆర్‌ఓలను ఆదేశించారు. ప్రత్యేక ప్రచార దినాల్లో విధులకు గైర్హాజరు కావడం, నిర్లక్ష్యం వహించడం లేదా విధులను సక్రమంగా నిర్వహించకపోవడాన్ని తీవ్రంగా పరిగణించి, సంబంధిత సిబ్బందిపై నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## రెబ్బెనలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల ప్రజాపాలన సంబరాలు..




**రెబ్బెన, (అక్షర రేఖ) :** రెబ్బెన మండల కేంద్రం లో డీసీసీ అధ్యక్షురాలు సుగుణ ఆదేశాలు మేరకు రెబ్బెన మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేసరి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు,ర్యాలీ జరుపుకొని అనంతరం సంబరాలు నిర్వహించడం జరిగింది.1000 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నో పథకాలు అమలు చేసింది. ముఖ్యంగా ఫ్రీ బస్సు, 2లక్షల, రుణమాఫీ, ఉచిత కరెంట్, రేషన్ కార్డు 5లక్షల ఇందిరమ్మ ఇల్లు , 500గ్యాస్ ఇంకా ఎన్నో పతకాలు అమలు చేసింది. ఇన్ని చేసిన బి ఆర్ ఎస్ పార్టీ ఏం చేసిందని అడుగుతుంది. వి.ఆర్.ఎస్ పార్టీ 10ఏండ్లు పరిపాలించి ఏం అభివృద్ధి చేసింది అని రెబ్బెన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ ఏం చేసిందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రకాష్ ,అధికార ప్రతినిధి దుర్గం రవీందర్, కార్యవర్గ సభ్యులు చిన్న సోమశేఖర్, మోడెమ్ చిరంజీవిగౌడ్ , జిల్లా మహిళా నాయకురాలు కుసుమ విజయ, నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు

## ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు

**కరీంనగర్‌లో బీఆర్ఎస్ 'వంటా వార్పు' నిరసన..**

**మాజీ మంత్రి గంగుల కమలాకర్ ధ్వజం**


**కరీంనగర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం 'వంటా వార్పు' నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు మహిళల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**గోదావరిఖని :** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి విమర్శించారు. సెప్టెంబర్ 4న గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో వంట?వార్పు, మార్కండేయ కాలనీలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ మహిళలకు ప్రతి నెలా ?2,500 ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకం కింద ?2,500, కళ్యాణలక్ష్మి పథకంతో తులం బంగారం, యువతులకు స్కూటీలు వంటి హామీలు

# టీచర్స్ డే వెనుక కథేంటీ

**హైదరాబాద్ :** భారతదేశవ్యాప్తంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని (టీచర్స్ డే) ఎంతో ఘనంగా జరుపుకుంటారు. మన భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించే గురువులను స్మరించుకుని, వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపే ఈ ప్రత్యేకమైన రోజు, మన దేశ రెండవ రాష్ట్రపతి, గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కూడా. ఆయన కోరిక మేరకే ఆయన పుట్టినరోజును గురుపూజోత్సవంగా జరుపుకోవడం దశాబ్దాలుగా ఆనవాయతీగా వస్తోంది.ఈ సంప్రదాయం వెనుక ఒక ఆసక్తికరమైన, స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. 1962లో సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన శిష్యులు, మిత్రులు కొందరు సెప్టెంబర్ 5న ఆయన పుట్టినరోజును ఘనంగా నిర్వహించడానికి అనుమతి కోరారు. దానికి ఆయన ఎంతో వినమ్రంగా స్పందించారు. తన పుట్టినరోజును వ్యక్తిగత వేడుకగా కాకుండా దేశంలోని ఉపాధ్యాయులందరినీ గౌరవించేలా 'ఉపాధ్యాయ దినోత్సవం'గా జరపాలని సూచించారు. ఆ మహనీయుడి నిరాడంబరత, గురువుల పట్ల ఆయనకున్న అపారమైన గౌరవం ఈ గొప్ప సంప్రదాయానికి నాంది పలికాయి.1888లో జన్మించిన డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం రాజనీతిజ్ఞుడే కాదు, అంతకుమించి గొప్ప విద్యావేత్త. ఆయన తన జీవితంలో ఎక్కువ కాలాన్ని బోధనకే అంకితం చేశారు. కలకత్తా యూనివర్సిటీ, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వంటి ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఆయన ఆచార్యులుగా పనిచేశారు. యువత ఆలోచనలను, తద్వారా సమాజ నిర్మాణాన్ని ఉపాధ్యాయులే సరైన మార్గంలో నడిపించగలరని ఆయన బలంగా విశ్వసించారు.అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 5న దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో గురుపూజోత్సవ వేడుకలు అంబరాన్నంటుతున్నాయి. విద్యార్థులు తమ గురువులకు బహుమతులు అందించి, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి తమ




కృతజ్ఞతను చాటుకుంటారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు కూడా ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులతో సత్కరిస్తాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ అందించిన ఈ గొప్ప వారసత్వం, గురువుల ప్రాముఖ్యతను ప్రతి ఏటా మనందరికీ గుర్తుచేస్తూనే ఉంటుంది.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించిన శ్రీవిద్య పాఠశాల




**జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 3 అక్షర రేఖ న్యూస్** మొరపల్లి, జగిత్యాల: శ్రీవిద్య పాఠశాల, మొరపల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణ, కృష్ణుని లీలలను ప్రతిబింబించే కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ వెంకట రమణ రావు పాల్గొని విద్యార్థులకు శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను వివరించారు. ఇటువంటి పండుగల ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆధ్యాత్మిక విలువలపై అవగాహన పెరుగుతుందని అన్నారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కూడా విద్యార్థులకు పరిచయం చేయడం పాఠశాల ప్రధాన లక్ష్యాలలో ఒకటని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ వేడుకలను విజయవంతం చేశారు.

## బిషప్ తుమ్మబాల హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు






**బచ్చన్నపేట(అక్షర రేఖ) సెప్టెంబర్:03** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బిషప్ తుమ్మబాల హైస్కూల్‌లో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో అలరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు, భక్తిగీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రదర్శించారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీకృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎఫ్ఆర్ వై బాలరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉట్టి కొట్టి ఉల్లాసంగా పాల్గొన్న చిన్నారులు..



**రెబ్బెన, (అక్షర రేఖ) :** రెబ్బెన మండలంలోని ఎస్ వి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలను ముందస్తుగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కృష్ణాష్టమి పండుగ ప్రత్యేకతను తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథులుగా వచ్చిన రెబ్బెన గ్రామ సర్పంచ్ దుర్గం భరద్వాజ్ , ఉపసర్పంచ్ వరలక్ష్మి ,సహకార సంఘం వైస్ చైర్మన్ రంగు మహేష్ గౌడ్ లు ఉట్టి ఆటను ప్రారంభించారు. అనంతరం పిల్లలు ఎంతో ఆనందంగా ఉట్టి పండుగను సంతోషంగా ఆడుకున్నారు. పిల్లలు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా విద్యార్థులు కృష్ణుని వేషంలోనూ, సత్యభామ వేషంలోనూ వచ్చిన వేషాలు అందరిని సంతోషపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దీకొండ విజయ్ కుమారి, బిఆర్ఎస్ నాయకులు దుర్గారావు, పాఠశాల ప్రిన్సిపాల్ దీకొండ సంజీవ్ కుమార్, ఉపాధ్యాయులు మంజు సురేష్, శ్రీనివాస్ ,నీలిమ, అరుణ, మల్లేశ్వరి ,మేఘన, రూప ,మహేందర్ లతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ నర్సింగరావు**



**జోగులాంబ గద్వాల,సెప్టెంబర్ 03(అక్షర రేఖ) :** గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు నర్సింగ రావు మండల స్థాయి అధికారులను ఆదేశించారు గురువారం వడ్డేపల్లి మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆలంపూర్ నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల్లో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఓ, ఇతర ఫార్మ్ పాండ్ల పురోగతి,లేబర్ బడ్జెట్,నివేదికలు, ఎస్టిమేషన్ల తయారీతో పాటు మండలాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. మండలాల వారీగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం వారీగా నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని,పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.లేబర్ బడ్జెట్‌కు అనుగుణంగా పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, ఎస్టిమేషన్ల తయారీ మరియు సంబంధిత నివేదికలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని,పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో సాధించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో ఆలంపూర్, రాజోలి, వడ్డేపల్లి, మానోపాడు, ఉండవెల్లి, ఎర్రవల్లి, అయిజ, ఇటిక్యాల మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈసీలు, టీఏలు పాల్గొన్నారు.

## బిజినెస్

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్..
### సెన్సెక్స్ 362 పాయింట్లు లాభం



భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం లాభాల్లో ముగిసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 362 పాయింట్లు పెరగగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 24 పాయింట్లు పెరిగింది. దీంతో నాలుగు రోజులుగా సాగిన నష్టాలకు శుక్రవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 531.88 పాయింట్ల పెరుగుదలతో 76,684.74 వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ 78.25 పాయింట్ల పెరుగుదలతో 23,951.70 వద్ద ప్రారంభమైంది. చివరకు సెన్సెక్స్ 362.57 పాయింట్ల లాభంతో 76,515.43 వద్ద, నిఫ్టీ 24.25 పాయింట్ల లాభంతో 23,897.70 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 విలువ 0.25 శాతం నష్టపోగా, నిఫ్టీ మైక్రోక్యాప్ 250 కూడా 0.67 శాతం నష్టపోయింది. నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ 0.90 శాతం పడిపోగా, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 1.07 శాతం పెరిగింది. 30 షేర్ బీఎస్ఈ ఇండెక్స్‌లో రిలయన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ లాభాల్లో ముగిశాయి. మరోవైపు ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, ఎటర్నల్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, భారత్ ఎలక్ట్రానిక్స్, మారుతి నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 95.52 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్స్ ధర అంతర్జాతీయ మార్కెట్‌లో 4,472 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.49 వద్ద ఉంది. మరోవైపు ఆసియన్ మార్కెట్లు కూడా ఈ రోజు లాభాల్లోనే ముగిశాయి. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2 శాతం, దక్షిణ కొరియాకు చెందిన కోస్పి అడ్వాన్సుడ్ 1.3 శాతం, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ 1.11 శాతం, షాంగై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్ 0.35 శాతం లాభపడ్డాయి. అమెరికన్ మార్కెట్లు కూడా 1 శాతానికి పైగా లాభాల్లో ముగిశాయి.

### కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్..
### ప్రాజెక్ట్‌కు ఒక్కరూ ముందుకు రాలేదు

దిల్లీ: కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు ఆదరణ కరవైంది. రూ.37,500 కోట్ల ప్రోత్సాహక పథకం కింద ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఒక్కరూ ముందుకు రాలేదు. సెప్టెంబర్ 7తో ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగియనుండగా.. ప్రైవేటు సంస్థల నుంచి గానీ, ప్రభుత్వ రంగం నుంచి గానీ ఒక్క దరఖాస్తు రాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. మన దేశంలో బొగ్గు నిల్వలు పుష్కలం. కానీ కర్బన ఉద్గారాల బెడద కారణంగా వాటిని సమర్థంగా వినియోగించుకోలేక.. ఇంధన అవసరాల కోసం దిగుమతులపైనే అధికంగా ఆధారపడుతున్నాం. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు 'బొగ్గు వాయువీకరణ (కోల్ గ్యాసిఫికేషన్)' విధానాన్ని ఆయుధంగా మలచుకోవాలని కేంద్రం తాజాగా సంకల్పించింది. ఇందుకోసం రూ.37,500 కోట్లతో ప్రోత్సాహక పథకానికి మే నెలలో ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆమోద ముద్ర పడింది. 75 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫై చేయడమే లక్ష్యంగా ఇటీవల ఈ పథకాన్ని కేంద్రం ప్రకటించింది.

# ఫోక్స్‌వ్యాగన్‌లో భారీగా ఉద్యోగాల కోత
## లక్ష మందిని తీసేస్తామని ప్రకటన

జర్మనీకి చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఫోక్స్‌వ్యాగన్ భారీగా ఉద్యోగ కోతలకు సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా లక్ష ఉద్యోగాలను తొలగించేందుకు నిర్ణయించినట్లుగా ప్రకటించింది. ఈ దశాబ్దం చివరి నాటికి ఈ ప్రక్రియ పూర్తి కానుందని వెల్లడించారు. ఈ మేరకు కంపెనీ యాజమాన్యం, కార్మిక సంఘాలు ఒక అంగీకారానికి వచ్చాయని పేర్కొంది. ఇందులో ఇప్పటికే 50 వేల ఉద్యోగాల కోతకు అంగీకరించగా.. తాజాగా మరో 50 వేల పోస్టులను తొలగించేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పింది. కాగా, కంపెనీ చరిత్రలోనే కాకుండా ప్రపంచ ఆటోమొబైల్ రంగంలోనే ఇది అతిపెద్ద పునర్వ్యవస్థీకరణగా నిలవనుంది. కంపెనీ ఆర్థికపరమైన అంశాలకు తగినట్లుగా ఉద్యోగుల సంఖ్యను క్రమబద్ధీకరించడం తప్పనిసరని ఫోక్స్‌వ్యాగన్ కంపెనీ ఈ సందర్భంగా పేర్కొంది. అమెరికా సుంకాలు, ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్‌లో హెచ్చుతగ్గులు, ముఖ్యంగా చైనాకు చెందిన సంస్థల నుంచి పెరుగుతున్న పోటీ కారణంగా యూరప్‌లో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ క్రమంలోనే లేఆఫ్స్‌కు నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఫోక్స్‌వ్యాగన్ కంపెనీలో దాదాపు 6.67 లక్షల మంది పనిచేస్తున్నారు. ఒక్క జర్మనీలోని దాదాపు 43 శాతం మంది విధులు నిర్వహిస్తున్నారు. కాగా, ఆ కంపెనీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా లక్ష ఉద్యోగాలను తగ్గిస్తామని ప్రకటించింది. అంటే మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 15 శాతానికి సమానం అన్నమాట. ఈ ఉద్యోగాల కోతను కార్మిక సంఘాలు వ్యతిరేకించినట్లుగా గతంలో వార్తలు వచ్చాయి.




అయితే తాజా ప్రకటనలో మాత్రం కార్మిక సంఘాలు కూడా అంగీకరించినట్లు తెలపడం గమనార్హం. కాగా, హ్యానోవర్, ఎమ్డెన్, జ్వికావ్, నెకార్సుల్మ్‌లోని నాలుగు జర్మన్ ప్లాంట్ల దీర్ఘకాలిక భవిష్యత్తుపై స్పష్టత లేదని కంపెనీ తెలిపింది. అయితే ఈ ప్లాంట్లకు ప్రత్యామ్నాయ వినియోగ మార్గాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. పూర్తి స్థాయి ప్లాంట్లను జర్మనీలో మూసివేయడం వోక్స్‌వ్యాగన్‌కు ఇదే తొలిసారి కానుందని కార్మిక వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే ప్లాంట్ల మూసివేతకు ఇప్పటివరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఐజీ మెటల్ యూనియన్ స్పష్టం చేసింది. కార్మికులు, లోయర్ సాక్సనీ రాష్ట్రంతో కలిసి చర్చల ద్వారా రాజీ కుదిరిందని తెలిపింది.

# అడోబ్ కొత్త సీఈఓ.. ఎవరీ అనిల్ చక్రవర్తి?

అడోబ్ సంస్థకు కొత్త సీఈఓగా అనిల్ చక్రవర్తి నియమితులయ్యారు. డిసెంబర్ 1 నుంచి ఆయన ఈ బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఇప్పటి వరకు దాదాపు 18 ఏళ్లుగా సంస్థకు నాయకత్వం వహించిన శంతను నారాయణ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌గా కొనసాగనున్నారు. అనిల్ చక్రవర్తి జనవరి 2020లో అడోబ్‌లో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, దాని డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ జనరల్ మేనేజర్‌గా చేరారు. సంవత్సరం తరువాత.. అతను కంపెనీ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో అంతటా ఎంటర్‌ప్రైజ్ కస్టమర్‌లకు సేవలు అందించే అడోబ్ యొక్క ప్రపంచవ్యాప్త ఫీల్డ్ కార్యకలాపాల బాధ్యతను కూడా స్వీకరించారు. డిసెంబర్ 2021లో, ఆయన డిజిటల్ ఎక్స్‌పీరియన్స్, ప్రపంచవ్యాప్త ఫీల్డ్ ఆపరేషన్స్ విభాగానికి అధ్యక్షుడిగా పదోన్నతి పొందారు. అడోబ్‌లో చేరడానికి ముందు, చక్రవర్తి నాలుగు సంవత్సరాల పాటు ఇన్ఫర్మాటికా సీఈఓగా పనిచేశారు. ఆయన తొలుత 2013లో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఈ ఎంటర్‌ప్రైజ్ క్లౌడ్ డేటా మేనేజ్‌మెంట్ కంపెనీలో చేరారు. తన కెరీర్ ప్రారంభంలో, ఆయన సిమాంటెక్ అండ్ వెరిసైన్‌లలో ఎగ్జిక్యూటివ్ పదవులను నిర్వహించారు. మెకిన్సీ ఛ కంపెనీలో కూడా పనిచేశారు. దీనివల్ల ఆయనకు టెక్నాలజీ పరిశ్రమలోని వివిధ రంగాలలో అనుభవం లభించింది. చక్రవర్తి భారతదేశంలోని వారణాసి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ పట్టా పొందారు. ఆయన మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మాస్టర్ ఆఫ్ సైన్స్, పిహెచ్.డి. పట్టాలను కూడా పొందారు.



# దౌత్య అనుబంధానికి క్రికెట్ కళ..
# జపాన్‌తో టీ20కి టీమిండియా సై..!

ఆసియా క్రీడల సన్నద్ధతలో ఉన్న భారత పురుషుల జట్టు అంతకంటే ముందే జపాన్‌తో టీ20 మ్యాచ్ ఆడనుంది. ఇండియా, జపాన్ మధ్య దౌత్య బంధానికి ప్రతీకగా ఇరుదేశాల జట్లు పొట్టి ఫార్మాట్‌లో తలపడనున్నాయి. భారత్, జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మొదలై 75 ఏళ్లు కావొస్తోంది. ఈ చరిత్రాత్మక సందర్భాన్ని పునస్కరించుకొని.. ఏకైక టీ20 మ్యాచ్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం భారత క్రికెట్ నియంత్రణ మండలి వెల్లడించింది. ఒలింపిక్స్, పారాలింపిక్స్ ఆతిథ్య హక్కులకోసం ప్రయత్నిస్తున్న భారత్ ఆ దిశగా 'స్పోర్ట్స్ 75'తో తొలి అడుగు వేయనుంది. ఇండియా, జపాన్ మధ్య క్రీడల్లో పరస్పర సహకారం కోసం ప్రధాని నరేంద్ర మోడీ, జపాన్ ప్రధాని సనే తకైచీలు మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగానే భారత్, జపాన్ ద్వైపాక్షిక బంధానికి 75 ఏళ్లు వస్తున్నాయి. ఈ సందర్భంగా ఇరుదేశాల క్రికెట్ జట్ల మధ్య టీ20 మ్యాచ్ ఖరారైంది.
ఈ అంశంపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. 'చరిత్రాత్మక సందర్భంలో భాగం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. జపాన్ వేదికగా ఇండియా, జపాన్ పురుషుల జట్లు ఏకైక టీ20 ఆడనున్నాయి. ప్రపంచ క్రికెట్‌లో ఇది చాలా ప్రధానమైనది. జపాన్, తూర్పు ఆసియాలో క్రికెట్ వ్యాప్తికోసం ఈ మ్యాచ్ ఉపయోగపడనుంది' అని వెల్లడించాడు. 'భారత్, జపాన్ మధ్య సుదీర్ఘ అనుబంధం, స్నేహం ఉంది. ఇరుదేశాల 75 ఏళ్ల దౌత్య అనుబంధ వేడుకల్లో క్రికెట్ భాగం కానుంది. ఏకైక టీ20 సాధ్యపడేందుకు కృషి చేసిన జపాన్ క్రికెట్ సంఘానికి ధన్యవాదాలు. ఆ దేశంలో క్రికెట్ పురోగతికోసం జేసీఏతో కలిసి బీసీసీఐ చర్యలు తీసుకోనుంది' అని సైకియా పేర్కొన్నాడు. జేసీఏ సీఈవో నవోకి మియాజి మాట్లాడుతూ.. 'వరల్డ్ ఛాంపియన్‌ను మా దేశానికి ఆహ్వానించడం మా క్రికెట్ సంఘానికి చరిత్రాత్మకమైన సందర్భం. టీ20 నిర్వహణ కోసం మాతో కలిసి పని చేస్తున్న బీసీసీఐకి కృతజ్ఞతలు. ఇరుదేశాల 75 ఏళ్ల దౌత్య అనుబంధ వేడుకల్లో ఈ మ్యాచ్ చూసేందుకు వచ్చే భారత, క్రికెట్ అభిమానులకు ఆత్మీయ స్వాగతం పలుకుతాం' అని పేర్కొన్నాడు. తొచిగిలోని సాంటో ఇంటర్నేషనల్ క్రికెట్ మైదానంలో సెప్టెంబర్ 22వ తేదీన ఏకైక టీ20 మ్యాచ్ ఉంటుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 9:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.




### వరల్డ్‌కప్ విజేతపై రెండేళ్ల నిషేధం..
### 62 మందిపై బీసీసీఐ చర్యలు..!



దేశవాళీ క్రికెట్‌లో మెరుస్తున్న యువ క్రికెటర్లకు భారత క్రికెట్ నియంత్రణ మండలి బిగ్ షాకిచ్చింది. అండర్-19 వరల్డ్‌కప్ విజేత రవి కుమార్ అండర్19 స్క్వాడ్‌లోని రోహిత్ యాదవ్‌లపై నిషేధం విధించింది. వయసు పరమైన నేరానికి పాల్పడినందున వీరిద్దరిని రెండేళ్లు సస్పెండ్ చేసింది బీసీసీఐ. రోహిత్ యాదవ్‌పై రెండేళ్లు నిషేధం విధించాం. మరో 62మందిని కూడా రెండేళ్ల కాలానికి సస్పెండ్ చేశాం అని శుక్రవారం బీసీసీఐ వర్గాలు తెలిపాయి. భారత అండర్-19 స్క్వాడ్‌లోని రోహిత్ యాదవ్‌పై రెండేళ్ల నిషేధం విధించింది బీసీసీఐ. ఇటీవలే శ్రీలంకపై రాణించి.. ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైన ఈ లెగ్ స్పిన్నర్‌కు ఇది ఊహించని షాక్. అలానే 2022లో అండర్-19 వరల్డ్‌కప్ గెలుపొందిన భారత జట్టులోని సభ్యుడు రవి కుమార్ కూడా వేటుకు గురయ్యాడు. ఉత్తరప్రదేశ్‌కు చెదిన రోహిత్ జట్టులో చోటు కోసం తన వయసును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని పసిగట్టిన బీసీసీఐ విచారణ చేపట్టింది. శ్రీలంక పర్యటన సమయంలో అతడు సమర్పించిన వయసు ధ్రువీకరణ పత్రాల్లో పుట్టిన సంవత్సరం వేర్వేరుగా ఉంది. ఒకదాంట్లో రోహిత్ 2007లో జన్మించినట్టు ఉండగా.. ఆధార్ కార్డులో మాత్రం 2009లో రోహిత్ పుట్టినట్టు ఉంది. ఇదివరకే ఈ విషయం తెలిసిన బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ రోహిత్‌ను జూనియర్ స్థాయిలో ఆడనివ్వలేదు. ఇప్పుడు బీసీసీఐ కూడా అతడి పుట్టిన సంవత్సరంలో తేడాలు ఉండడాన్ని తీవ్రంగా పరిగణించింది. అతడు తన వయసును దాచేందుకు ప్రయత్నించాడని నిర్ధారించుకున్న భారత బోర్డు రెండేళ్లు సస్పెండ్ చేసింది. అతడితో పాటు వయసు సంబంధిత ధ్రువపత్రాలు సరిగ్గా లేని 62 మందిపై వేటు వేసింది బీసీసీఐ. అంతేకాద.. ఎడమ చేతివాటం స్పిన్నర్ విషాల్ భాట్టి సైతం ఈ లిస్ట్‌లో ఉన్నాడు.

## స్పోర్ట్స్

### ఇది అరంభం మాత్రమే..
### ఆ ఇద్దరి నుంచి చాలా నేర్చుకున్నా..!



మహిళల క్రికెట్‌లో పరుగుల రాణిగా అవతరించిన స్మృతి మంధాన దిగ్గజాలను వెనక్కి నెట్టేసింది. ఆసియా కప్‌లో ఒకేఒక్క మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక రన్స్, ఎక్కువ శతకాలతో రికార్డు నెలకొల్పిన మంధాన.. ఇద్దరి ఆట చూసి తాను స్ఫూర్తి పొందానని చెప్పింది. భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ఆస్ట్రేలియా వెటరన్ మేగ్ లానింగ్‌ల ప్రభావం తనపై ఎంతో ఉందని చెప్పిన మంధాన.. ఇది అంతం కాదు ఆరంభం మాత్రమేనని అంటోంది. దుబాయ్‌లో జరుగుతున్న మహిళల ఆసియా కప్ లో శతక్కొట్టిన భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డుల మోత మోగించింది. శుక్రవారం హాంకాంగ్ చైనా బౌలర్లను బెంబేలెత్తించిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. పరుగుల శిఖరాన్ని అధిరోహించింది. టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ రికార్డును.. అటు మేగ్ లానింగ్ అత్యధిక శతకాల రికార్డను బ్రేక్ చేసిందీ వైస్ కెప్టెన్. మ్యాచ్ అనంతరం మాట్లాడిన మంధాన ఇది ఆరంభం మాత్రమే అని చెప్పింది. భవిష్యత్‌లో మరిన్ని రికార్డులను తన పేరిట రాసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొంది. 'హాంకాంగ్ చైనాతో మ్యాచ్‌లో నేను బ్యాటింగ్‌కు వెళ్లేంత వరకూ అత్యధిక పరుగుల రికార్డు కోసం ఎన్ని రన్స్ చేయాలి? అనేది నాకు తెలియదు. మిథాలీ రాజ్ ఓ లెజెండ్. రోల్ మోడల్ కూడా. మేమంతా ఆమె బ్యాటింగ్ చూస్తూ పెరిగాం. అయితే.. అత్యధిక పరుగులతో మిథాలీ రికార్డును బ్రేక్ చేస్తానని నేను కలలో కూడా అనుకోలేదు. కానీ, ఇప్పుడు టాప్‌లో ఇద్దరు భారతీయులు ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. అలానే మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో 18 సెంచరీలతో మేగ్ లానింగ్(ఆస్ట్రేలియా)ను దాటేయడం చాలా గొప్పగా అనిపిస్తోంది. నా దృష్టిలో 18వ సంఖ్య అనేది చాలా మంచి నంబర్. మహిళల క్రికెట్‌లో దిగ్గజాలైన మిథాలీ, లానింగ్.. ఆటను చూస్తూ నేను చాలా నేర్చుకున్నా' అని మంధాన వెల్లడించింది. ప్రస్తుతం మంధాన పేరిట మూడు ఫార్మాట్లలో 10,869 పరుగలున్నాయి. మిథాలీ 10,868 రన్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక సెంచరీల విషయానికొస్తే.. మంధాన 18తో అగ్రస్థానంలో ఉండగా.. లానింగ్, లారా వొల్వార్ట్ (దక్షిణాఫ్రికా)లు 17 శతకాలతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు.



## సంక్రాంతి రేసులో 'కాకా'.. హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్!

లటాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరోసారి రికార్డులను తిరగరాసేందుకు మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ (కె.ఎస్. రవీంద్ర) మరో అడుగు ముందుకు వేస్తున్నారు. వీరిద్దరి కలయికలో ఇప్పటికే వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'వాల్తేరు వీరయ్య' సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' సినిమాకు సంబంధించిన కీలకమైన షూటింగ్ అప్‌డేట్‌ను చిత్రబృందం వెల్లడించింది. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన తదుపరి కీలక షెడ్యూల్ సెప్టెంబర్ 7వ తేదీ నుంచి హైదరాబాద్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ తాజా షెడ్యూల్‌లో సినిమాలోని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించడానికి దర్శకుడు బాబీ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత వెంకట్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలు మరియు షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేస్తున్న మేకర్స్, ఈ సినిమాను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కొత్త లుక్‌లో కనిపించబోతున్న ఈ చిత్రంలో ఆయనతో పాటు నటి అనస్వర రాజన్, నివేతా పేతురాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## సూర్య 50వ సినిమా అదేనా..

### 'రోలెక్స్'పై హీరో క్లారిటీ,

### లోకేష్ కనగరాజ్ చేతికి కీలక బాధ్యత!

తమిళ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉన్నారు. కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, కమర్షియల్ సినిమాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్‌తోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆయన.. ప్రస్తుతం భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి సినిమాలతో సక్సెస్ అందుకున్న సూర్య.. తన నెక్స్ట్ సినిమాల విషయంలో మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వీటన్నింటికంటే ఇప్పుడు సినీ అభిమానుల దృష్టి సూర్య కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన 50వ సినిమాపైనే ఉంది. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'విక్రమ్' సినిమాలో పరిచయం చేసిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ రోలెక్స్‌ను హీరోగా పెట్టి ఓ పూర్తి స్థాయి సినిమా తెరకెక్కనుందనే ప్రచారం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సూర్య స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కమల్ హాసన్ హీరోగా లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన 'విక్రమ్' సినిమాలో సూర్య కొద్దిసేపు మాత్రమే కనిపించారు. అయితే చివర్లో డ్రగ్ లార్డ్ రోలెక్స్‌గా ఆయన ఇచ్చిన ఎంట్రీ మాత్రం సినిమాకే హైలైట్‌గా నిలిచింది.భయంకరమైన లుక్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్, క్రూరమైన నటనతో సూర్య పోషించిన రోలెక్స్ క్యారెక్టర్ ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. సినిమా పూర్తయిన తర్వాత కూడా రోలెక్స్ పాత్రపై చర్చ కొనసాగింది. ఈ పాత్రను ఆధారంగా చేసుకుని పూర్తి స్థాయి సినిమా రావాలని అప్పటి నుంచే అభిమానులు కోరుతున్నారు. లోకేష్ కనగరాజ్ క్రియేట్ చేసిన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో రోలెక్స్ పాత్రకు ఉన్న ప్రాధాన్యత కూడా ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచింది. తాజాగా సూర్య ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ.. లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం 'రోలెక్స్' కథకు సంబంధించిన పూర్తి స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారని వెల్లడించినట్లు సమాచారం.దీంతో ఇంతకాలం కేవలం ప్రచారంగా వినిపించిన 'రోలెక్స్' ప్రాజెక్ట్‌పై ఇప్పుడు మరోసారి భారీ చర్చ మొదలైంది. లోకేష్ పూర్తి స్థాయి స్క్రిప్ట్ సిద్ధం చేసి సూర్యకు వినిపించిన తర్వాతే ఈ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందనే విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.సూర్య కెరీర్‌లో 50వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌ను అభిమానులు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అందులోనూ 'విక్రమ్'లో రోలెక్స్‌గా సూర్యకు వచ్చిన క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుంటే.. అదే పాత్రతో పూర్తి సినిమా వస్తే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.అయితే సూర్య 50వ సినిమా 'రోలెక్స్'గానే ఉంటుందని ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. సూర్య స్వయంగా చెప్పిన వివరాల ప్రకారం లోకేష్ ఈ కథను సిద్ధం చేస్తున్నారన్న విషయం మాత్రం ప్రాజెక్ట్‌పై ఆసక్తిని మరింత పెంచుతోంది.





## కృష్ణాష్టమి కానుకగా 'కృష్ణంభజే' ఫస్ట్ లుక్ విడుదల.. మార్కండేయుడిగా నటుడు బ్రహ్మాజీ!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో భక్తి, ఆధ్యాత్మిక భావాలతో తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం 'కృష్ణంభజే'. జయశ్రీ మీడియా సమర్పణలో కలాల్ శ్రీనివాస్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు నాగరాజ్ కొట్టే దర్శకత్వం వహిస్తున్నారు. పౌరాణిక మరియు భక్తిరస అంశాల సమాహారంగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినీ వర్గాల్లో, ప్రేక్షకులలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఈ సినిమా తొలి లుక్‌ను సోషల్ మీడియా వేదికగా అధికారికంగా విడుదల చేశారు. ఈ చిత్రంలో నటుడు బ్రహ్మాజీ అత్యంత ప్రాధాన్యత కలిగిన మార్కండేయ పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన అచ్చమైన సంప్రదాయ ఆధ్యాత్మిక రూపంలో దర్శనమివ్వడం విశేషం. ఒంటిపై కాషాయ వస్త్రాలు, మెడలో రుద్రాక్ష మాలలు, నుదుటిపై విభూతి రేఖలు ధరించి, చేతిలో ఆయుధంతో ఆయన కనిపించిన తీరు భక్తికి, తపస్సుకు ప్రతీకలా నిలుస్తోంది. ఎప్పుడూ విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించే బ్రహ్మాజీ, ఈ పౌరాణిక భక్తిరస చిత్రంలో పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ లుక్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో కథాబలంతో పాటు ఆకట్టుకునే ప్రత్యేక సన్నివేశాలకు పెద్దపీట వేసినట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. దర్శకుడు నాగరాజ్ కొట్టే అందించిన బలమైన కథ, కథనాలతో పాటు మాటల రచయితగా వ్యవహరిస్తున్న రచ్చ రవి సంభాషణలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సినిమాలో ప్రదీష్ హీరోగా నటిస్తుండగా, వంగమయి పటేల్ కథానాయికగా అలరించనున్నారు. వీరితో పాటు మురళీ గౌడ్, రచ్చ రవి, అభయ్ బెతిగంటి, గౌతమ్ రాజు, దయానంద్ రెడ్డి, యాదమ్మ రాజు వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ బాధ్యతలను రాము సి.ఎం మరియు సూర్య మీసాల సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. మంథెన త్రినాథ్, సత్య సామేష్ అందిస్తున్న సంగీతం సినిమాలోని సన్నివేశాలకు ప్రాణం పోయనుందని సమాచారం. ఎడిటర్‌గా జి. రాకేష్ గౌడ్, కొరియోగ్రాఫర్లుగా ఏ.ఆర్. బాబు మరియు బాలకృష్ణ, ఫైట్ మాస్టర్‌గా రవితేజ పని చేస్తున్నారు. శ్రీరాం గుప్త సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్‌గా వివరెడ్డి, పీఆర్‌ఓగా అశోక్ దయ్యాల వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే టీజర్‌తో పాటు ఇతర ప్రచార చిత్రాలను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## హీరోయిన్ల వివాదంపై తాప్సీ షాకింగ్ కామెంట్స్..

### ప్రేక్షకులనే నిందిస్తూ మేకర్స్ తప్పించుకుంటున్నారా?

సినిమాల్లో హీరోయిన్లను చూపించే విధానం మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన రామ్ చరణ్ 'పెద్ది' , కన్నడ స్టార్ హీరో యష్ నటించిన 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రాల్లో మహిళా పాత్రలను ప్రెజెంట్ చేసిన తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. హీరోయిన్ల పాత్రలు, వారి లుక్, దుస్తులు, కెమెరా యాంగిల్స్ విషయంలో గ్లామర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారనే అభిప్రాయాలు నెటిజన్ల నుంచి వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా హీరోయిన్ తాప్సీ పన్ను చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తన తాజా చిత్రం 'గాంధారి' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ.. సినిమా పరిశ్రమలో 'డిమాండ్ అండ్ సప్లై' విధానం, సోషల్ మీడియా విమర్శలు, ప్రేక్షకుల అభిరుచులపై కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమాల్లో హీరోయిన్లను గ్లామర్‌గా చూపించడంపై సోషల్ మీడియాలో వచ్చే విమర్శల గురించి తాప్సీని ప్రశ్నించగా.. డిజిటల్ ప్రపంచానికి, గ్రౌండ్ లెవల్‌లో ఉన్న ప్రేక్షకుల అభిప్రాయాలకు చాలా తేడా ఉంటుందని ఆమె చెప్పింది. ముఖ్యంగా మాస్ సినిమాల విషయంలో సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు సినిమాలపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని తాప్సీ అభిప్రాయపడింది. నెట్‌లో ఎంత చర్చ జరిగినా.. అదే గ్లామర్ ఫొటోలను జూమ్ చేసి, వివిధ యాంగిల్స్‌లో వీడియోలు తయారు చేసి వైరల్ చేసే వాళ్లు కూడా సోషల్ మీడియాలోనే ఉన్నారని ఆమె పేర్కొంది. అంటే ఒకవైపు అదే కంటెంట్‌ను విమర్శిస్తూ.. మరోవైపు దానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలను వైరల్ చేయడం కూడా జరుగుతోందని తాప్సీ చెప్పుకొచ్చింది. దీనిని బట్టి అలాంటి కంటెంట్‌కు సోషల్ మీడియాలో కొంత మేర ఆదరణ ఉందనే విషయాన్ని పూర్తిగా కొట్టిపారేయలేమని ఆమె అభిప్రాయపడింది. సినిమా పరిశ్రమలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయన్న దానిపై తాప్సీ తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఇండస్ట్రీలో కూడా డిమాండ్ అండ్ సప్లై సూత్రమే పనిచేస్తుందని ఆమె చెప్పింది. ప్రేక్షకులు ఇలాంటి కంటెంట్‌ను కోరుకుంటున్నారని, దాని ద్వారా సినిమాలకు డబ్బులు వస్తాయని నిర్మాతలు, దర్శకులు భావించినప్పుడు అదే తరహా సినిమాలు, సన్నివేశాలు తెరకెక్కుతాయని తాప్సీ పేర్కొంది. అలా క్రమంగా సినిమా కథ, కళ, నటన వంటి అంశాలు వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆమె అభిప్రాయపడింది. కరోనా మహమ్మారికి ముందు సినీ పరిశ్రమ మంచి మార్పు దిశగా పయనించిందని తాప్సీ చెప్పింది. అయితే ప్రస్తుతం మళ్లీ కొన్ని పాత పద్ధతులు తిరిగి వస్తున్నాయని ఆమె అభిప్రాయపడింది. సినిమా ఆశించిన స్థాయిలో లేకపోతే దానికి ప్రేక్షకుల అభిరుచులను కారణంగా చూపుతూ మేకర్స్ తప్పించుకునే పరిస్థితి ఉందని తాప్సీ వ్యాఖ్యానించింది. నటీనటులు పరిశ్రమలో మార్పు కోసం ఎంత ప్రయత్నించినా.. ప్రేక్షకుల నుంచి మద్దతు లేకపోతే ఆ పోరాటంలో విజయం సాధించడం కష్టమని ఆమె చెప్పుకొచ్చింది.



Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: aksharareKhadaily@gmail.com